

ప్రధాని మోదీకి నమస్కరిస్తున్న మంత్రి సవిత

డబుల్ ధమాకా..!

కొత్త కేబినెట్‌లో జిల్లాకు అగ్రతాంబూలం

రెండు మంత్రి పదవులపై కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు

జిల్లావ్యాప్తంగా సంబరాలు



ప్రమాణ స్వీకారం అనంతరం సంతకం చేస్తున్న సవిత



మంత్రిగా ప్రమాణం చేస్తున్న సత్యకుమార్ యాదవ్





మంత్రులుగా సవిత, సత్యకుమార్ యాదవ్

కొత్త జిల్లాకు ఇది అసలైన పండుగ. జిల్లావాసులంతా ఎగిరి గంతేసే సిసలైన కానుక. అద్వితీయమైన రోజు. రాష్ట్ర మంత్రివర్గంలో అగ్రతాంబూలం లభించింది. జిల్లాకు డబుల్ ధమాకా. ఏకంగా రెండు మంత్రి పదవులు దక్కాయి. రాష్ట్ర మంత్రులుగా ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, పెనుకొండ నుంచి గెలిచిన సవిత బుధవారం గన్నవరంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ ఆనందభరిత ఘట్టాలను జిల్లావాసులంతా వీక్షించారు. కేరింతలు, చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. తరువాత జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహాలు, టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. కేక్‌లు కట్ చేసి, ఆనందం పంచుకున్నారు. పలుచోట్ల భారీ స్ర్కీన్లు ఏర్పాటు చేసి, వందలాది మంది గుమికూడి ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షిస్తూ సంబరాలు చేసుకున్నారు.

పుట్టపర్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రజాప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. జిల్లాకు అగ్రతాంబులం దక్కింది. ఇద్దరిని మంత్రి పదవులు వరించాయి. దీంతో కూటమి శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. తొలిసారిగా పెనుకొండ, ధర్మవరం నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఎస్ సవిత, సత్యకుమార్‌యాదవ్‌ను మంత్రి పదవులు వరించాయి. జిల్లాలో అత్యధిక మెజార్టీతో పెనుకొండ నుంచి ఎమ్మెల్యేగా కురుబ సామాజిక వర్గానికి చెందిన ఎస్ సవిత గెలుపొందారు. బీసీ మహిళ కావడతో చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కింది. ధర్మవరం నుంచి కూటమి భాగస్వామి బీజేపీ తరఫున తొలిసారిగా గెలిచిన సత్యకుమార్ యాదవ్‌కు పొత్తు మిత్రధర్మంలో భాగంగా రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం లభించింది. బీసీ నేత కావడం, ఆపై బీజేపీ కేంద్ర పెద్దలతో సత్సంబంధాలు కలిగి ఉండడం కలిసి వచ్చే అంశాలు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు తన మంత్రివర్గంలో 24 మందికి అవకాశం ఇచ్చారు. అందులో శ్రీసత్యసాయి జిల్లాలో బీసీ వర్గానికి చెందిన ఇద్దరికి మంత్రి పదవులు కేటాయించడం గమనార్హం. ఇక జిల్లా అభివృద్ధి పరుగులు పెడుతుందని అందరిలో ఆశలు చిగురించాయి.

కూటమి శ్రేణుల సంబరాలు

చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కడంతో కూటమి శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. పెనుకొండ, ధర్మవరంతో పాటు జిల్లా వ్యాప్తంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా పల్లెపట్నంలో భారీ, డిజిటల్ స్ర్కీన్లు ఏర్పాటు చేసి, బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తొలిసారి గెలుపొందిన సవితకు మంత్రి పదవి దక్కడంపై పెనుకొండ కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పొత్తుధర్మంలో భాగంగా సత్యకుమార్‌యాదవ్ మంత్రి పదవి దక్కడంతో ప్రజాప్రభుత్వంలో జిల్లాకు సముచిత స్థానం లభించినట్లయింది.

పోరాట పటిమే..

పుట్టపర్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పోరాట పటిమే పెనుకొండ ఎమ్మెల్యే సవితకు మంత్రి పదవి తెచ్చిపెట్టింది. వైసీపీ అరాచక పాలనలో ప్రజల పక్షాన సవిత ఎదురొడ్డి పోరాటం చేశారు. కేసులు పెట్టి ఆర్థిక మూలలను దెబ్బతీసినా ఎక్కడా బెణకకుండా ఎదుర్కొన్నారు. పెనుకొండలో టీడీపీ పక్షాన పోరాటం చేశారు. ఇక్కడ మంత్రి ఉషశ్రీచరణ్‌ను బరిలోకి దింపినా మట్టికరిపించి, భారీ మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. సుదీర్ఘకాలం తరువాత ఎన్టీఆర్ మంత్రివర్గంలో అత్యధిక శాఖల మంత్రిగా ఎస్ రామచంద్రారెడ్డి పనిచేశారు. ఆయన కుమార్తె సవిత ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో పెనుకొండ నుంచి ఎమ్మెల్యే బరిలో నిలిచారు. భారీ మెజార్టీతో గెలిచారు. తొలిసారే చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.

నాడు తండ్రి.. నేడు తనయ..

నియోజకవర్గాల పునర్విభజనకు ముందు 1983లో పెనుకొండ నుంచి ఎస్ రామచంద్రారెడ్డి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఎన్టీఆర్ మంత్రి వర్గంలో 11 శాఖలకు మంత్రిగా వ్యవహరించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, 1996లో హిందూపురం ఎంపీగా గెలిచారు. ఆయన



బాటలోనే కుమార్తె సవిత.. తండ్రి రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు. 2005లో రాజకీయ రంగప్రవేశం చేశారు. ప్రజారాజ్యం పార్టీలో చేరి, పెనుకొండ టిక్కెట్ ఆశించారు. అవకాశం దక్కలేదు. తరువాత ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాజకీయంగా అడుగు ముందుకు వేశారు. తండ్రికి గుర్తింపునిచ్చిన టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. 2017-19 మధ్య రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసి, గుర్తింపు తీసుకువచ్చారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించారు. వైసీపీ అరాచక పాలనలో ప్రజల పక్షాన పోరాడుతూ టీడీపీ శ్రేణులకు అండగా నిలబడ్డారు. సవితపై వైసీపీ ప్రభుత్వం నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, తీవ్ర ఇబ్బంది పెట్టింది. అక్రమ కేసులకు భయపడకుండా సవిత పోరాటం సాగించారు. 2024లో టీడీపీ పెనుకొండ అభ్యర్థిత్వంపై బీకే పార్థసారథి, సవిత మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఎట్టకేలకు సవితనే కూటమి అభ్యర్థిగా ఎంపిక చేశారు. కళ్యాణదుర్గం నుంచి మంత్రి ఉషశ్రీచరణ్‌ను తీసుకొచ్చి వైసీపీ అభ్యర్థిగా పోటీలో నిలిపారు. సవిత ముందు ఉషశ్రీచరణ్ నిలువలేకపోయారు. 33,388 ఓట్ల భారీ మెజార్టీతో సవితకు పెనుకొండ ప్రజలు పట్టం కట్టారు. పోరాట పటిమే ఆమెకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కేలా చేసిందనడంలో సందేహం లేదు.

సంచలనాల సత్యకుమార్

- పోలింగ్‌కు 39 రోజుల ముందు టిక్కెట్
- తక్కువ కాలంలోనే ఎమ్మెల్యేగా ఎన్నిక
- తొలిసారే వరించిన మంత్రి పదవి
- 39 ఏళ్ల తరువాత ధర్మవరానికి అమాత్య యోగం

ధర్మవరం, జూన్ 12: సత్యకుమార్ యాదవ్ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో సంచలనంగా మారారు. ఎమ్మెల్యేగా ఆయన గెలుపు ఎంతో ప్రత్యేకం. ధర్మవరం రికార్డులను తిరగరాశారనడంలో అతిశయోక్తి లేదు. ఆయనకు బీజేపీ టిక్కెట్ కేటాయించడం నుంచి అమాత్య పదవి దక్కేవరకు అన్నీ సంచలనాలే. అందుకే ధర్మవరం వాసులు.. సత్యకుమార్ ఓ అదృష్ట జాతకుడంటూ కితాబిస్తున్నారు. ఆయన విజయం సంచలనమో, నియోజకవర్గాన్ని అదే రీతిలో అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తారన్న గంపెడాశతో ఎదురు చూస్తున్నారు.

టిక్కెట్ రావడంతో మొదలు..

సత్యకుమార్ యాదవ్ ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి. ఆయన ఎంపీ టిక్కెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించినా ఫలించలేదు. అదే తరుణంలో ధర్మవరం ఎమ్మెల్యే టిక్కెట్‌ను పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించారు. ఎంపీ అవకాశం దక్కక నిరాశతో ఉన్న సత్యకుమార్ యాదవ్‌కు ధర్మవరం అసెంబ్లీ టిక్కెట్ దక్కేలా చేసింది. ఆ తరువాత ఏప్రిల్ 4న మొదటిసారిగా ధర్మవరం నియోజకవర్గంలోకి ఆయన అడుగుపెట్టారు. అప్పటికి సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు 39 రోజులు మాత్రమే ఉంది. అందులో కూడా నామినేషన్లు, పరిచయ కార్యక్రమాలతో దాదాపు 10 రోజులు గడిచిపోయాయి. ఉన్న 29 రోజుల్లోనే ప్రణాళికాబద్ధంగా ప్రచారం సాగించారు. ఎన్నికల్లో విజయం సాధించారు. ఆయన ధర్మవరంలోకి అడుగు పెట్టిన 67 రోజులకే అమాత్య పదవి కూడా వరించడం సంచలనమే. ఇందులో మరో ప్రత్యేకత ఉంది. 4 దశాబ్దాలకు ధర్మవరానికి మంత్రి పదవి సత్యకుమార్ యాదవ్ రూపంలో వరించడం విశేషం.

ఎన్నేళ్లకు..

ధర్మవరం నియోజకవర్గానికి 39 ఏళ్ల తరువాత మంత్రి పదవి దక్కింది. రాష్ట్రంలో ధర్మవరం శాసనసభ నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు ఇద్దరిని మాత్రమే మంత్రి పదవి వరించింది. మూడో వ్యక్తి సత్యకుమార్‌యాదవ్. టీడీపీ ఏర్పడకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి పీవీ చౌదరి మంత్రిగా పనిచేశారు. టీడీపీ ఆవిర్భావం తరువాత 1985లో గరుడమ్మగారి నాగిరెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి నాలుగు దశాబ్దాలపాటు ధర్మవరాన్ని మంత్రి పదవి ఊరిస్తూ వస్తోంది. సత్యకుమార్ యాదవ్‌కు ఆ యోగం దక్కడంతో నిరీక్షణకు తెరపడింది.

మిన్నంటిన సంబరాలు

ధర్మవరంలో బీజేపీకి స్వతహాగా ఓటు బ్యాంకు లేకపోయినా మిత్రపక్షాల సహకారంతో సత్యకుమార్‌యాదవ్ విజయదుంధుబిమోగించారు. ఢిల్లీపెద్దల ఆశీస్సులతో మంత్రి పదవి కూడా లభించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోసైతం బాణసంచా కాల్చి, కేక్‌లు కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ధర్మవరంలో అవినీతి పాలన అంత మొదించామనీ, నీతివంతమైన పాలన అందించడమే సత్యకుమార్ ధ్యేయమని కూటమి వర్గీయులు పేర్కొంటున్నారు.

రాజకీయ నేపథ్యం

విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్నారు. అఖిల భారత విద్యార్థి పరిషత్‌లో చేరారు. డిప్లొమా చదువుతున్న రోజుల్లో కళాశాల విభాగ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1990-93 వరకు భారతీయ జనతా పార్టీతో ఆయన రాజకీయ బంధం బలపడుతూ వచ్చింది. పలు భాషల్లో సత్యకుమార్‌కు ఉన్న ప్రావీణ్యం వల్ల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, కర్ణాటక ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. కర్ణాటక, ఏపీలో ఏబీవీపీలో ఉంటూ రాజకీయ వ్యవహారాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. బీజేపీ జాతీయ నేత వెంకయ్యానాయుడు దృష్టిలో పడ్డారు. ఆయనతో ఏర్పడిన పరిచయం దాదాపు 25 సంవత్సరాలుగా కొనసాగుతోంది. బీజేపీ సభ్యత్వం తీసుకునే ముందు సత్యకుమార్ భారత ఉపరాష్ట్రపతికి ఓఎస్డీగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రికి అదనపు ప్రైవేటు కార్యదర్శిగా, పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి సహాయ కార్యదర్శిగా, హోం వ్యవహారాలను చూసే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌కు సీనియర్ ప్రైవేటు సెక్రటరీగా వ్యవహరించారు. అప్పట్లో అడ్వానీ రథయాత్రలో కీలకపాత్ర పోషించారు. బీజేపీ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు కొనసాగారు. హిందీ, ఇంగ్లీషు, మరాఠీసహా దక్షిణాది భాషల్లో సత్యకుమార్‌కు ప్రావీణ్యం ఉంది. ప్రస్తుతం రాష్ట్రమంత్రి పదవి వరించింది.

- సత్యకుమార్ యాదవ్ అందిస్తున్న సేవలను గుర్తించి బీజేపీ అధినాయకత్వం 2018 జూలైలో జాతీయ కార్యదర్శిగా నియమించింది.
- పార్టీ తొలిసారిగా నిర్వహించిన కేరళ జన్ సురక్ష యాత్ర సమన్వయకర్తగా సత్యకుమార్ వ్యవహరించారు. 24 రోజుల పాటు సాగిన ఈ యాత్ర ద్వారా పార్టీ రాష్ట్ర కేడర్‌లో ఉత్సాహం నింపారు.

సత్యకుమార్ యాదవ్ ప్రొఫైల్



పేరు: సత్యకుమార్‌యాదవ్
పుట్టినతేదీ: 16-09-1971
భార్య: త్రివేణి
విద్య: ఎంఏ (పొలిటికల్ సైన్స్)
కులం: బీసీ (యాదవ్)
స్వగ్రామం: గడేకల్లు, విడపకల్లు మండలం, అనంతపురం జిల్లా
ప్రస్తుతం: ప్రొద్దుటూరులో నివాసం.
విద్యార్హత: ప్రొద్దుటూరు మున్సిపల్ పాఠశాల, నాగర్ కర్నూల్ (ప్రస్తుతం తెలంగాణ)లో పాఠశాల విద్య పూర్తి చేశారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో పీయూసీ, మదనపల్లిలో డిప్లొమా, బెంగళూరులో ఇంజనీరింగ్, మధురై కామరాజు యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్‌లో పీజీ, చెన్నైలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేశారు. ప్రస్తుతం వెంకటేశ్వర యూనివర్సిటీలో లా కోర్సు అభ్యసిస్తున్నారు.

ధర్మవరం ప్రజలకు రుణపడి ఉంటా..

నన్ను మంత్రిస్థాయి వరకు తీసుకొచ్చిన ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఆదరాభిమానాలు వెలకట్టలేనివి. అందరికీ రుణపడి ఉంటా. ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు. బీజేపీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజల సహకారంతో గెలిచా. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా ముందుంటా.

-సత్యకుమార్ యాదవ్, మంత్రి

అంతటా సంబరం

- జిల్లాకు రెండు మంత్రి పదవులతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం
- భారీ స్ర్కీన్లపై ప్రమాణ స్వీకారోత్సవం వీక్షణ
- ఎన్టీఆర్ విగ్రహాలు, చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకాలు
- కేక్‌లు కట్ చేసి, సంబరాలు



ధర్మవరంలో సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారాన్ని భారీ స్ర్కీన్‌పై తిలకిస్తున్న కూటమి శ్రేణులు, ప్రజలు



కొత్తచెరువులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు



పెనుకొండలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు



పుట్టపర్తిలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పుట్టపర్తి/పుట్టపర్తి రూరల్, జూన్ 12: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని జిల్లా అంతటా బుధవారం సంబరాలు మిన్నంటాయి. విజయవాడలోని కేసరపల్లి ఐటీ పార్కులో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, మంత్రులుగా జనసేన, బీజేపీ టీడీపీ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లాలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన భారీ డిజిటల్ స్ర్కీన్లపై ప్రమాణ స్వీకారోత్సవాన్ని జనం వీక్షించారు. జిల్లాకేంద్రంతోపాటు ధర్మవరం, పెనుకొండ, కదిరి, హిందూపురం, మడకశిరలో వీటిని ఏర్పాటు చేశారు. బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ర్యాలీలు నిర్వహించారు. కొత్తచెరువులో 1008 కొబ్బరికాయలు కొట్టి, ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పుట్టపర్తిలోని హనుమాన్ కూడలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. యువత, విద్యార్థులు భారీ ర్యాలీ చేశారు. ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్‌కు మంత్రి పదవి దక్కడంతో పట్టణంలో భారీ స్ర్కీన్‌పై ప్రమాణ స్వీకారాన్ని వీక్షించేందుకు భారీఎత్తున శ్రేణులు, జనం తరలివచ్చారు. కేరింతలు కొడుతూ కార్యక్రమాన్ని వీక్షించారు. పెనుకొండ ఎమ్మెల్యే సవిత మంత్రిగా ఎంపికవడంతో పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబు చిత్రపటానికి కూటమి శ్రేణులు క్షీరాభిషేకం చేశారు.

అలరించిన నృత్యాంజలి

పుట్టపర్తి, జూన్ 12: సత్యసాయి యూత్ బృందం ప్రదర్శించిన కథక్ నృత్యాంజలి భక్తులను మైమరపింపజేసింది. హరయాణాకు చెందిన 2వేల మంది భక్తులు పర్తియాత్ర చేపట్టి బుధవారం స్థానిక ప్రశాంతినిలయం చేరుకున్నారు. సాయికుల్వంత్ సభామండపలంలో సత్యసాయి శరణం మమ పేరిట సంగీత కచేరి నిర్వహించారు. అనంతరం యువత కథక్ నృత్యాంజలి పేరిట నృత్యంతో భక్తులను అలరింపజేశారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.



నృత్యం చేస్తున్న సాయి యువత

అక్కడ చంద్రన్న ప్రమాణం.. ఇక్కడ ఉచిత ఆటో ప్రయాణం..

పుట్టపర్తి, జూన్ 12: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో పట్టణానికి చెందిన ఆటోడ్రైవర్ యాసీన్ బుధవారం రోజంతా ప్రయాణీకులను ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చాడు. యాసీన్ టీడీపీ వీరాభిమాని. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారాన్ని పురస్కరించుకుని తన ఆటోలో ప్రయాణికులను రైల్వేస్టేషన్ నుంచి సూపర్‌హాస్పిటల్, పుట్టపర్తికి ఉచితంగా తీసుకెళ్లాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రయాణీకులను ఇలా ఉచితంగా గమ్యానికి చేర్చి, టీడీపీ అధినేతపై అభిమానం చాటుకున్నాడు.



ఉచిత సేవకు ఆటోను బస్టాండులో సిద్ధంగా ఉంచిన డ్రైవర్ యాసీన్

విస్తారంగా వర్షాలు

పుట్టపర్తి రూరల్, జూన్ 12: జిల్లావ్యాప్తంగా మంగళవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా కదిరిలో 35.2 మి.మీ, వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపారు. నల్లమాడ 33.0, రామగిరి 31.2, చెన్నేకొత్తపల్లి 30.0, కొత్తచెరువు 28.0, ధర్మవరం 26.4, బుక్కపట్నం 25.4, ముదిగుబ్బ 24.6, తలుపుల 22.4, నంబులపూలకుంట 18.6, పుట్టపర్తి 16.2, గాండ్లపెంట 12.2, గోరంట్ల 11.2, ఓబుళదేవరచెరువు 8.4, కనగానపల్లి 6.2, నల్లచెరువు, సోమందేపల్లి 2.8, రొద్దం 1.8, పెనుకొండలో 1.4 మి.మీ, వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారం.. కూటమి శ్రేణుల సంబరం

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు విజయవాడ లోని కేసరపల్లిలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే పలువురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇందుకు గాను పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల వ్యా ప్తంగా కూటమిశ్రేణులు. ప్రజలు సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం సంబరాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చారు. కేక్‌లు కట్ చేశారు. పలు చోట్ల చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బైక్ ర్యాలీలు చేపట్టారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఇంకా కొన్ని చోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు.


ధర్మవరంలో కేక్ కట్ చేస్తున్న కూటమి శ్రేణులు


ఓడీసీలో 50కిలోల భారీ కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


ముదిగుబ్బలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కూటమి శ్రేణులు


కదిరి ఎన్టీఆర్ సర్కిల్‌లో కేక్ కట్ చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు, కూటమి శ్రేణులు


బత్తలపల్లిలో..


నల్లమాడ స్వాతి క్లినిక్‌లో..


నంబులపూలకుంటలో..


రెక్కమానులో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక స్ర్కీన్ల ఏర్పాటు

- భారీగా తరలివచ్చి తిలకించిన కూటమి శ్రేణులు, ప్రజలు


కొత్తచెరువులో ప్రత్యేక స్ర్కీన్ ద్వారా ప్రమాణస్వీకారాన్ని తిలకిస్తున్న ప్రజలు, కూటమి శ్రేణులు

ధర్మవరం, జూన్ 12: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం చేపట్టిన ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించడానికి పట్టణంలో ప్రత్యేక స్ర్కీన్‌ను ఏర్పాటుచేశారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్ర్కీన్ ద్వారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసిన ప్రమాణ స్వీకారాన్ని భారీగా టీడీపీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి తిలకించారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ఎల్.నరేంద్రచౌదరి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు డప్పువాయిద్యాలతో, బైకు ర్యాలీ నిర్వహిస్తూ క్రీడామైదానికి చేరుకున్నారు. చంద్రబాబు సీఎంగా, సత్యకుమార్‌యాదవ్ రాష్ట్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో కేరింతలు వేస్తూ బాణా సంచా కాల్చారు. వేలాది మంది తరలిరావడంతో కూటమి శ్రేణులు భోజన సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్‌కుమార్, పట్టణఅధ్యక్షుడు పరిశేసుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు/కదిరి: చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించడానికి మండలకేంద్రంలో భారీ స్ర్కీన్ ఏర్పాటుచేయడంతో నాలుగురోడ్ల కూడలి జన సమూహంగామారింది. పలు గ్రామాల్లో టీడీపీ, జనసేన నాయకులు కలిసి సంబరాలు చేసుకున్నారు. కదిరి పట్టణంలో కూడా సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులతోపాటు పలువురు టీడీపీ నాయకులు చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని తిలకించడానికి ప్రధాన సర్కిళ్లలో ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేశారు.

బాలలతో పనిచేయిస్తే చర్యలు: డీఎస్పీ

కదిరి, జూన్ 12: బాలలతో పనిచేయిస్తే చట్టరీత్యా నేరమని డీఎస్పీ శ్రీలత అన్నారు. అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో రెడ్స్ సంస్థ వారు సమావేశం నిర్వహించారు. డీఎస్పీ పాల్గొని మాట్లాడారు. చదువుకోవాల్సిన బాల బాలి కలతో ఎవరైనా పనులు చేయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించాలన్నారు. అనంతరం బాలకార్మిక వ్య వస్థ వ్యతిరేక పోస్టర్లు విడుదల చేశారు. రెడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేసుకోవాలి

పుట్టపర్తిరూరల్, జూన్ 12: జిల్లాలోని వంట గ్యాస్ వినియోగదారులందరూ తమ పరిధిలోని గ్యాస్ ఏజెన్సీల కార్యాలయాల్లో తప్పకుండా ఈకేవైసీ చేసుకోవాలని జిల్లా గ్యాస్ ఏజెన్సీల అసోసియేట్ పీవీ రాజీవ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఏదైనా అనుకోని గ్యాస్ ప్రమాదాలు సంభవిస్తే ఈకేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే ప్రమాదబీమా వర్తిస్తుందన్నారు. గ్యాస్ పుస్తకం, ఆధార్‌కార్డు నఖలు, ఫోన్‌నెంబర్ అందచేసి వేలిముద్ర లు వేయించి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. గ్యాస్ పుస్తకం ఎవరిపేరుతో ఉంటుందో వారే ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన సూచించారు.


నారాలోకేశ్‌ను అభినందిస్తున్న కొల్లకుంట అంజినప్ప

మంత్రులకు అభినందనలు

పుట్టపర్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేపట్టిన నారాలోకేశ్‌కు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప అభినందనలు తెలిపారు. విజయవాడలో బుధవారం రాష్ట్ర మంత్రి వర్గం ప్రమాణ స్వీకారం చేపట్టింది. అనంతరం సభాప్రాంగణం వద్ద నారా లోకేశ్‌ను కొల్లకుంట అంజినప్ప కలిసి అభినందనలు తెలిపారు. అలాగే సవితకు కూడా అభినందలు తెలియజేశారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

నల్లమాడ, జూన్ 12: మండలకేంద్రానికి సమీపంలో ఉన్న కొత్తబావి గంగమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు ఆలయ నిర్వాహకుడు పొరకలనాగరాజు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి ఆలయ గ్రిల్‌కు రెండుతాళాలు వేశామని, కాగా దుండగులు కింద ఉన్న తాళాన్ని పగులకొట్టి గ్రిల్‌ను వెడల్పు చేసి లోపలికి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే గంగమ్మ ఆలయం సమీపంలో ఉన్న రైతు మహమ్మద్ రఫీక్‌ఖాన్ మామిడి తోట షెడ్‌కు తాళాలు పగలకొట్టి బోరు మోటారు, స్టార్టర్, పంపు చోరీ చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అధిక ఫీజు వసూళ్లను అరికట్టండి

కొత్తచెరువు, జూన్ 12: జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు పవన్‌కుమార్ కోరారు. ఈ మేరకు మండలకేంద్రంలో బుధవారం డీఈఓ మీనాక్షిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.



విద్యుత్ ప్రమాదంలో
నలుగురికి గాయాలు

గాండ్లపెంట, జూన్ 12: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఫ్లెక్సీలు కడుతుండగా విద్యుత్ ప్రమాదం జరిగి నలుగురు టీడీపీ శ్రేణులు గాయపడ్డారు. శుభాకాంక్షలు తెలిపేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా, పైనున్న విద్యుత్ వైర్లు తగలడంతో నారాయణ అనే కార్యకర్తకు తీవ్రగాయాలు కాగా, మరోముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. నారాయణను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్వల్పంగా గాయపడిన ముగ్గురు కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ముగిసిన రాజుల పరుష

నల్లమాడ, జూన్ 12: మండలంలోని సోమగుట్టపల్లి సమీపంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న రాజులపరుష బుధవారం ముగిసింది. పలువురు మహిళలు స్థానిక అక్కదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.








సభా వేదిక వద్ద కోలాహలం



వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..
ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

బస్సెక్కిన అభిమానం






చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు పదర్శన


వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి


జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..



మంత్రి సవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


మంత్రి పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

అమాత్యులకు అభినందనలు

అనంతపురం అర్బన్: జిల్లా నుంచి మంత్రులుగా ప్రమాణ స్వీకారం పయ్యావుల కేశవ్, సవితకు అభినందనలు వెల్లువెత్తాయి. మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ సవితకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విజయ వాడ లో సవితను కలిసి వారు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సవితకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.
- రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పయ్యావుల కేశవ్‌కు విజయవాడలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మాజీ మేయర్ స్వరూప, టీడీపీ గాండ్ల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ విశాలాక్షి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ కార్యకర్త ఆత్మహత్య

గుడిబండ, జూన్ 12: మండల పరిధిలోని మందలపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మూగప్పగారి హనుమంతరాయప్ప(43) వైసీపీ ఓటమిని జీర్ణించుకోలేక బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఐ మణి ప్రతాప్ తెలిపారు. హనుమంతరాయప్ప వైసీపీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా ఉండేవాడు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమితో తీవ్ర మనోవేదనకు లోనయ్యాడు. టీడీపీ కూటమి తరఫున బుధవారం మంత్రివర్గ ప్రమాణ స్వీకారం ఉండటంతో ఆ వార్తలను టీవీలో చూసి జీర్ణించుకోలేకపోయాడు. బహిర్భూమికి వెళ్లి.. గ్రామ సమీపంలోని చింతచెట్టుకు ఉరివేసుకున్నాడు. మృతుడికి భార్య హనుమక్క, కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.


చింతచెట్టుకు ఉరి వేసుకుని..

అయోధ్యకు ఆర్టీసీ బస్సుయాత్ర

హిందూపురం అర్బన్, జూన్ 12: ఏపీఎస్ ఆర్టీసీ హిందూపురం డిపో ఆధ్వర్యంలో అయోధ్య, కాశీ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఎనిమిది రోజుల యాత్రలో 14 పుణ్యక్షేత్రాలు, పుణ్య నదీ స్నానాలు ఉంటాయని డిపో మేనేజర్ శ్రీకాంత్ బుధవారం ప్రకటించారు. హిందూపురం నుంచి ఈ నెల 24, జూలై 12, ఆగస్టు 9తేదీల్లో మూడుసార్లు సూపర్ లగ్జరీ బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. మొదట హైదరాబాద్ శంషాబాద్ వద్ద చిన్నజీయర్ స్వామీజీ నిర్మించిన రామానుజచార్యుల ఆలయం, యాదగిరిగుట్ట, నరసింహస్వామి దేవాలయం అక్కడ నుంచి నిజామాబాద్ బాసర సరస్వతీ దేవాలయం, అలహాబాద్ ప్రయాగ్ రాజ్‌గంగ, యమున, సరస్వతీ పుణ్యనదుల నదీ స్నానాలు, అయోధ్య శ్రీబాలరాముడి దర్శనం, సీతాదేవి ఇల్లు, జనకమహారాజ్‌కోట, అనంతరం కాశీలోని విశ్వనాథుని దర్శనం, విశాలాక్షమ్మ దర్శనం, గంగానదీ పుణ్యతీర్థ స్నానం, కాలభైరవ దర్శనం, విశాఖ పట్నం రామకృష్ణ బీచ్, కైలాస గిరి, సింహాచలం అప్పన్న దర్శనం, అన్నవరం, సత్యనారాయణ స్వామి దర్శనం, ద్వారక తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనం, అన్నమయ్య క్షేత్రం, విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం, అమరావతి, అమరేశ్వరుని దర్శనం, కోటప్పకొండ శ్రీపరమేశ్వర లింగదర్శనం, శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జునస్వామి దర్శనం, యాగంటి బసవన్న దర్శనం చేయించి హిందూపురంతో యాత్ర ముగుస్తుందన్నారు. 14 రోజుల యాత్రకు ధర కేవలం రూ. 8,500 ఉంటుందన్నారు. వంట వారిని ఆర్టీసీ ఏర్పాటు చేస్తుందని ఆహార దినుసులు బస్సులో యాత్రికులు అందించాలన్నారు. విడిది సమయంలో యాత్రికులే ఖర్చులు భరించాలన్నారు. యాత్రకు వెళ్లదలచిన వారు రిజర్వు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9440834715, 7382863007, 73828 61308ను సంప్రదించాలన్నారు.

రైళ్ల రద్దు.. దారి మళ్లింపు..

గుంతకల్లు, జూన్ 12: రైల్వే లైన్లకు విద్యుత్ పనుల వల్ల ఏర్పడనున్న ట్రాఫిక్ బ్లాక్‌ల కారణంగా కొన్ని రైళ్లను రద్దు చేసి, మరికొన్నింటిని దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. నాందేడ్-బెంగళూరు నాందేడ్ ఎక్స్‌ప్రెస్ (నెం. 16594) రైలును జూలై 30, ఆగస్టు 6, 13 తేదీల్లో రద్దు చేసినట్లు తెలిపారు. జూలై 2, 9 తేదీల్లో ఈ రైలును యలహంక-బెంగళూరు సెక్షన్‌లో రద్దు చేసి, యలహంక-నాందేడ్ మధ్య నడపనున్నట్లు తెలిపారు. తిరుగు ప్రయాణపు రైలు (నెం. 16593)ను జూలై 2, 9, 30 తేదీల్లోనూ, ఆగస్టు 6, 13 తేదీల్లో దాదాపు గంటన్నర ఆలస్యంగా నడపనున్నట్లు వివరించారు. ముంబై- బెంగళూరు మధ్యన నడిచే ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ (నెం. 11301) రైలును జూలై 2, 9 తేదీల్లో గౌరీబిదనూరు నుంచి బయ్యపనహళ్లి, బెంగళూరు, హోసూరు మీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఈ రైలు అరగంట ఆలస్యంగా నడపనున్నట్లు తెలిపారు. యశ్వంతపూర్-కోర్బా ఎక్స్‌ప్రెస్ (నెం.12251) రైలును ఈనెల 18న బాలార్షా, నాగపూర్, గోండియా స్టేషన్ల మీదుగా మళ్లించనున్నట్లు తెలిపారు.

చీనీకాయలు టన్ను రూ.38 వేలు

అనంతపురం రూరల్, జూన్ 12: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.38 వేలు, కనిష్ఠంగా రూ.15 వేలు, సరాసరి రూ.25 వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 802 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

వైసీపీ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం

- ఇక స్వేచ్ఛగా పని చేస్తాం
- సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమిరెడ్డి అంజినరెడ్డి

హిందూపురం, జూన్ 12 : వైసీపీ ప్రభుత్వ హయాంలో రెండున్నరేళ్లుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, కొత్త ప్రభుత్వంలో స్వేచ్ఛగా పని చేస్తామని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భీమిరెడ్డి అంజినరెడ్డి పేర్కొన్నారు. బుధవారం హిందూపురంలో గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంజినరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మారిన నేపథ్యంలో సచివాలయ ఉద్యోగుల్లో ఆందోళన, అనుమానాలు నెలకొన్నాయన్నారు. అయితే అలాంటి వాటికి ఆస్కారం లేదన్నారు. మంత్రి నారాలోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారని, సచివాలయ ఉద్యోగులు స్వేచ్ఛగా పని చేసుకోవచ్చన్నారు. గతంలో ఉద్యోగులు ఎన్నో అవమానాలు, ఇబ్బందులకు గురయ్యారు. రెండు సంవత్సరాల్లో ప్రొఫెషన్ డిక్లరేషన్ చేస్తామని తొమ్మిదినెలలు ఆలస్యంగా ఇచ్చారన్నారు. అది కూడా ఉద్యోగులు ఉద్యమిస్తేనే ప్రభుత్వంలో చలనం వచ్చిందన్నారు. సచివాలయ ఉద్యోగులను పలుశాఖల అధికారులు అజమాయిషీ చేసి బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామన్నారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే ప్రభుత్వానికి భజనపరుడిగా ఉన్న వెంకటరామిరెడ్డి అసోసియేషన్‌ను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారన్నారు. తన అధికారంతో బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. ప్రజలకు మంచి సేవ అందిద్దామని ఈ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని, సమస్యలేవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. కార్యక్రమంలో సత్యసాయిజిల్లా అసోసియేషన్ అధ్యక్షులు జేపీరెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు శ్రీనివాసులు, హర్షవర్దన్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భీమిరెడ్డి అంజినరెడ్డి

అన్న క్యాంటిన్ పునఃప్రారంభం



అన్న క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

పెనుకొండ టౌన్, జూన్ 12 : పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్‌ను ఎన్నికల కోడ్ సందర్భంగా మూసివేసివేశారు. మంత్రి సవిత సూచనలతో తిరిగి బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ప్రారంభించారు. పెద్దఎత్తున అన్న క్యాంటిన్‌ను పేదలు సద్వినియోగం చేసుకున్నారు. టీడీపీ మండల మాజీ కన్వీనర్ శ్రీరాములు, సంజప్ప, బీజేపీ నాయ కులు రామక్రిష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన సీసీఈ న్యాక్ బృందం



రికార్డులను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

పెనుకొండ, జూన్ 12: స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బుధవారం ఉన్నత విద్యాశాఖకు చెందిన సీసీఈ ప్రీ న్యాక్ బృందం సందర్శించింది. సీసీఈ (కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్) లోని అకడమిక్ ఆఫీసర్స్ డాక్టర్ టీ జానకిరామ్, ఇవరప్రసాద్ కళాశాలలోని అన్ని విభాగాలను సందర్శించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. త్వరలో కళాశాలలను ప్రధాన బృందం సందర్శించనుంది. దీంతో ముందుగా పరిశీలించి లోటుపాట్లు సరిదిద్ది కళాశాలకు ఉత్తమ గ్రేడింగ్ వచ్చేందుకు దోహదపడే సలహాలు, సూచనలను ప్రీ న్యాక్ బృందం సభ్యులు ఇచ్చారు. దీంతో బృందం సభ్యులకు కళాశాల ప్రిన్సిపాల్ డాకర్ జేవీవీఎన్ కేశవరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ యశోదరాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్ప, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ పట్టణ కన్వీనర్ రాజీనామా

మడకశిరటౌన్, జూన్ 12: వైసీపీ మడకశిర పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప బుధవారం తన పార్టీ ప పదవి కి రాజీనామా చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మడకశిర పట్టణ పరిధిలో అత్యధిక శాతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓట్లు నమోదయ్యాయి. ఇది ఒక రకంగా వైసీపీ అభ్యర్థి విజయానికి గండికొట్టిందని చర్చ సైతం సాగింది. దీనికి బాధ్యత వహిస్తూ వైసీపీ పట్టణ కన్వీనర్ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



వృద్ధుడి మృతదేహం

పెనుకొండ రూరల్, జూన్ 12 : మండలంలోని వెంకటాపురం వద్ద ఉన్న ఈశ్వర్ ర బ్బర్ ఫ్యాక్టరీ బస్టాప్ సమీపంలో బుధవారం గుర్తుతెలియని వృద్ధుడు అనారోగ్యంతో మృతిచెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ దాదా పీర్ తెలిపారు. వెంకటాపురం తండా బస్టాప్ వద్ద 80 సంవత్సరాలున్న వృద్ధుడు స్పృహతప్పి పడిపోయాడని స్థానికులు సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అతడిని పెనుకొండ ఆసుపత్రికి తరలించామన్నారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు. మృతుడికి దాదాపు 80సంవత్సరాలు ఉంటాయని, అతడు ఈ పరిసర ప్రాంతాల్లో యాచిస్తూ కనబడ్డాడని స్థానికులు తెలిపారు.

విద్యుత్ ప్రమాదంలో నలుగురికి గాయాలు

గాండ్లపెంట, జూన్ 12: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం మండలకేంద్రంలో ఫ్లెక్సీలు కడుతుండగా విద్యుత్ ప్రమాదం జరిగి నలుగురు టీడీపీ శ్రేణులు గాయపడ్డారు. శుభాకాంక్షలు తెలిపేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా, పైనున్న విద్యుత్ వైర్లు తగలడంతో నారాయణ అనే కార్యకర్తకు తీవ్రగాయాలు కాగా, మరోముగ్గురికి స్వల్పగాయాలయ్యా యి. నారాయణను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్వల్పంగా గాయపడిన ముగ్గు రు కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

మిలటరీ మద్యం పట్టివేత

అనంతపురం క్రైం, జూన్ 12: : రాప్తాడు మండలం పంగలరోడ్డు వద్ద ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి ఎనిమిది బాక్సుల మిలటరీ మద్యాన్ని పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. రూ.1,52,100 విలువైన 96.. 750 ఎంఎల్ మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. అనంతపురం నగరంలో అధిక ధరలకు విక్రయించడానికి అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడినట్లు సీఐ యల్లయ్య తెలిపారు.

శిలాఫలకం ధ్వంసం.. ముగ్గురిపై కేసు: అనంతపురం రూరల్ మండలం కాటిగానికాల్వలో రైతుభరోసా కేంద్రంలో శిలాఫలకం ధ్వంసం చేసిన ఘటనలో అనంతపురం రూరల్ పోలీసులు బుధవారం ముగ్గురిపై కేసు నమోదు చేశారు. లక్ష్మీదేవి, రామాంజినేయులు, చంద్రమౌళినాయుడుపై కేసు నమోదు చేశారు.

విజేత.. అనంత

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 12: ఆంధ్రా క్రికెట్ అండర్-19 మహిళా సౌత్‌జోన్ విజేత అనంతపురం జిల్లా జట్టు నిలిచింది. ఆంధ్రా క్రికెట్ అండర్-19 మహిళా సౌత్‌జోన్ పోటీల్లో కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జట్లపై వరుస విజయాలు నమోదు చేసిన జిల్లా జట్టు బుధవారం స్థానిక అనంత క్రీడాగ్రామంలో నిర్వహించిన కడప మ్యాచ్‌లో వర్షం కారణంగా రద్దు చేశారు. అండర్-19 జిల్లా మహిళా జట్టు 14 పాయింట్లతో విజేతగా ప్రకటించారు. ఈ టోర్నీలో జిల్లా బ్యాటర్లు నేహా (170), ఆర్షియా (113), అమూల్య (100) సెంచరీల మోత మోగించారు. జిల్లా బౌలర్ హస్సిరెడ్డి ఏకంగా 11 వికెట్లు పడగొట్టింది.

అంబరాన్నంటిన తెలుగు తమ్ముళ్ల సంబరాలు

భాగస్వాములైన బీజేపీ, జనసేన శ్రేణులు



ఎన్టీఆర్ సర్కిల్‌లో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు



మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రమాణస్వీకారాన్ని వీక్షిస్తున్న ప్రజలు



కేక్ కట్ చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

హిందూపురం, జూన్ 12 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా బుధవారం హిందూపురంలో టీడీపీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ 'నారా చంద్రబాబు నాయుడు అనే నేను' అన్న మాట వినడానికి ఐదేళ్లుగా ఎదురుచూశామన్నారు. టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నాగరాజు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారో త్సవం తిలకించేందుకు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం, ఎన్టీఆర్ సర్కిల్‌లో భారీ ఎల్ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేశారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, బాణసంచా కాల్చారు. రెండో వార్డులో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆర్టీసీ కా లనీలోని శివాలయంలో పూజలు చేసి, 101కొబ్బరికాయలు కొట్టారు. మండలంలోని పల్లెల్లోనూ మిఠాయిలు పంచి పెట్టారు. వీరంపల్లిలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు.



పెనుకొండ అంబేడ్కర్ సర్కిల్‌లో ఎల్ఈడీ స్ర్కీన్‌లో వీకిస్తున్న దృశ్యం

పెనుకొండ రూరల్, జూన్ 12 : పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్, మునిసిపల్ కార్యాలయం ఎదుట రెవెన్యూ, మునిసిపల్ అధికారులు ఎల్ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాలవేసి నివాళులర్పించారు. చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అంబేడ్కర్, కృష్ణదేవరాయల సర్కిళ్లలో బాణసంచా పేల్చుతూ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని సవిత స్వగ్రామమైన రాంపురంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, బాణసంచా కాల్చారు. పెనుకొండ నగర పంచాయతీ మంగాపురంలోని వినాయక ఆలయంలో స్వామివారికి 101టెంకాయలు కొట్టారు. వెంకటగిరిపాళ్యంలో కేక్‌కట్ చేసి, బాణసంచా కాల్చారు.



మడకశిరలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షిస్తున్న తెలుగుతమ్ముళ్లు, పట్టణ వాసులు

మడకశిరటౌన్: పట్టణంలోని అమరాపురం బస్టాండు ఆవరణంలో, వాల్మీకి సర్కిల్‌లో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, మెప్మా సిబ్బంది ఎల్ఈడీ స్ర్కీన్‌లను ఏర్పాటు చేశారు. పట్టణ వాసులు పెద్దఎత్తున తరలివచ్చారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం ప్రారంభం కాగానే తెలుగు తమ్ముళ్ల పెద్దఎత్తున టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం 20 కిలోల కేక్‌కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సహకారంతో పట్టణంలోని షిర్డీసాయినాథుడి ఆలయంలో పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రెస్ వెంకటేశ్



మంత్రి సవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న మగ్బూల్



బాలకృష్ణను సత్కరిస్తున్న బండారు బాలాజీ

పురం నాయకుల అభినందనలు

హిందూపురం, జూన్ 12 : మంత్రి పదవిని దక్కించుకున్న సవితను పురం నాయకులు సన్మానించారు. ప్రమాణస్వీకారానికి విజయవాడకు వెళ్లిన హిందూపురం నాయకులు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, మగ్బూల్, ప్రెస్‌వెంకటేశ్, రంగారెడ్డి, రజిని తదితరులు బుధవారం మంత్రిని కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

బాలకృష్ణకు సత్కారం : మంత్రివర్గ మాణస్వీకారోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను హిందూపురం నాయకులు బండారు బాలాజీ, ప్రెస్ వెంకటేశ్ వేర్వేరుగా కలిసి అభినందించారు. హ్యాట్రిక్ సాధించడంతో ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

పెనుకొండ రూరల్: మండలంలోని వెంకటగిరిపాళ్యానికి చెందిన టీడీపీ నాయకులు మంత్రి సవితకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు చంద్రబా బు మంత్రి వర్గంలో స్థానం లభించడంతో బుధవారం విజయవాడ చేరుకున్న టీడీపీ వెంకటగిరిపాళ్యం టీడీపీ నాయకులు తుపాకుల రవి, వడ్డె వెంకటేశు తదితరులు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సవితకు అభినందనలు తెలిపారు.

17585 మంది రైతులకు 15090.6 క్వింటాళ్ల వేరుశనగ పంపిణీ: ఏడీ

మడకశిర, జూన్ 12 : ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన వేరుశనగ ను మంగళవారినికి నియోజకవర్గంలోని ఆర్‌బీకేలలో 17585 మంది రైతులకు15090.6 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు వ్యవసాయశాఖ ఏడీ కృష్ణమీనన్ తెలిపారు. కార్యాలయంలో ఏడీ మాట్లాడుతూ మడకశిర మండలంలో 20 ఆర్‌బీకేల ద్వారా5249 మంది రైతులకు 4378.5క్వింటాళ్లు, అమరాపురం మండలంలో 15 ఆర్‌బీకేల ద్వారా 4052 మంది రైతులకు 3656.3 క్వింటాళ్లు, గుడిబండ మండలంలో 15ఆర్‌బీకే ల ద్వారా 3340 మంది రైతులకు 2841 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే అగళి మండలంలో 11 ఆర్‌బీకేల ద్వారా2031 మంది రైతులకు 1740.6 క్వింటాళ్లు, రొళ్ల మండలంలో 10ఆర్‌బీకేల ద్వారా2913 మంది రెతులకు 2474.29 కింటాళ్ల వేరుశనగను పంపిణీచేశామన్నారు. మడకశిర డివిజన్‌కు 16124 క్వింటాళ్లు కేటాయించారు. ఇప్పటివరకు 15090.6క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగను పంపిణీ చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు వేరుశనగ విత్తన కాయలను అందిస్తున్నామన్నారు.

39 ఏళ్ల తర్వాత మంత్రి పదవి

ఉరవకొండ, జూన్ 12: ఉరవకొండ నియోజకవర్గానికి 39 ఏళ్ల తర్వాత మంత్రి పదవి దక్కింది. ఇక్కడి నుంచి గెలిచిన గుర్రం నారాయణప్ప 1995లో మంత్రి అయ్యారు. ఆ తరువాత ఎవరినీ అదృష్టం వరించలేదు. ఇన్నేళ్ల తరువాత టీడీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల కేశవ్‌కు మంత్రివర్గంలో స్థానం లభించింది. 1994లో కేశవ్ తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత మరో నాలుగుసార్లు గెలిచారు. ఉరవకొండ నియోజకవర్గం నుంచి వరుసగా ఏడుసార్లు ఆయన పోటీ చేశారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినా, కేశవ్ ఓటమి చెందారు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చారుగానీ.. మంత్రి పదవి దక్కలేదు. ఈసారి మాత్రం నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తూ.. కేశవ్‌కు మంత్రి పదవి ఇచ్చారు.

రెండు గ్రామాల్లో దోపిడీకి యత్నం

యల్లనూరు, జూన్12: మండలంలో మంగళవారం రాత్రి రెండు గ్రామాల్లో చోరీకి దుండగులు ప్రయత్నించారు. కూచివారిపల్లి గ్రామంలో శ్రీదేవి ఆరుబయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో ఆమె మెడలో ఉన్న గొలుసును అపహరించడానికి దుండగుడు ప్రయత్నించాడు. అయితే ఆ సమయంలో ఆమె ప్రతిఘటించడంతో కొడవలితో దాడిచేశాడు. ఈ దాడిలో ఎడమ చేతికి రక్త గాయాలయ్యాయి. బొప్పేపల్లి గ్రామంలో కూడా అర్ధరాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి ఇంటిలోకి చొరబడుతుండగా చుట్టుపక్కల వారు గట్టిగా అరవడంతో పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఒకేరోజు వరుసగా రెండు సంఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎస్ఐ గిరిబాబు ఉదయమే రెండు గ్రామాలకు వెళ్లి పరిస్థితి తెలుసుకున్నారు.

స్టూడెంట్ కిట్ల పంపిణీ

హిందూపురం అర్బన్, జూన్ 12: విద్యార్థుల కోసం ప్రభుత్వం నుంచి వచ్చిన స్టూడెంట్ కిట్లను బుధవారం పట్టణ పరిధిలోని ఎంజీఎం పాఠశాలలో ఎంఈఓ గంగప్ప, ఎంఈఓ 2 ప్రసన్న లక్ష్మి ఆయా పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 25,103 పాఠ్యపుస్తకాలు, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 52596 పాఠ్యపుస్తకాలు అందించారు. వీటితో పాటు 87057 నోటు పుస్తకాలు, 9325 బెల్టులు అందించారు. బూట్లు గురువారం వస్తాయని, రెండు రోజుల్లోగా అన్ని కిట్లను ఆయా పాఠశాలకు అఅందించాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి ఆదేశాలు అందాయని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ఎంటీలు, పిటీఐలు, ఎంఐఎస్ నందిని, కంప్యూటర్ ఆపరేటర్ తౌసీఫ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎన్‌బీకే, టీడీపీ అభిమానులు

పావగడ, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో పావగడ కమ్మ సంఘం, బాలకృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తదితర విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. పట్టణంలోని బోవి కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించినట్లు ఎన్‌బీకే సంఘం అధ్యక్షుడు గంగినేని దేవరాజు తెలిపారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

నల్లమాడ, జూన్ 12:

మండలకేంద్రానికి సమీపంలో ఉన్న కొత్తబావి గంగమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు ఆలయ నిర్వాహకుడు పొరకలనాగరాజు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి ఆలయ గ్రిల్‌కు రెండుతాళాలు వేశామని, కాగా దుండగులు కింద ఉన్న తాళాన్ని పగులకొట్టి గ్రిల్‌ను వెడల్పు చేసి లోపలికి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే గంగమ్మ ఆలయం సమీపంలో ఉన్న రైతు మహమ్మద్ రఫీక్‌ఖాన్ మామిడి తోట షెడ్‌కు తాళాలు పగలకొట్టి బోరు మోటారు, స్టార్టర్, పంపు చోరీ చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అధ్వానంగా రహదారులు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నారాయణమ్మ కాలనీలో తేలికపాటి వర్షానికే రోడ్డుపై నిలిచిన నీరు

పెనుకొండ రూరల్, జూన్ 12 : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని గ్రా మాల్లో రహదారులు చాలా అధ్వానంగా మారాయి. ఆయా రహదారుల్లో పడిన గుంతల్లో చిన్నపాటి వర్షానికే నీరు నిలుస్తోంది. దీంతో రాకపోకలకు పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత వైసీపీ హయాంలో పెనుకొండ నుంచి కోనాపురం వెళ్లే రహదారి, ఇస్లాపురం వెళ్లే రహదారులు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో చాలా అధ్వానంగా తయారయ్యాయి. గుంతలమయం అయ్యాయి. అలాగే వర్షాలకు రహదారుల్లో కంకరతేలడం వల్ల వాటిపై ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని అందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పెనుకొండ నుంచి కోనాపురం వెళ్లే రహదారి పరిస్థితి ఇలా ఉంది. స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థులు నిత్యం ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డులో పలుమార్లు ద్విచక్రవాహన ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. నగర పంచాయతీ అధికారులకు, పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా రోడ్డు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహించారని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

టీడీపీ శ్రేణుల సంబరాలు



గోరంట్లలో ప్రమాణస్వీకార సంబరాలు



గోరంట్లలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

గోరంట్ల, జూన్ 12: ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రిగా సవిత ప్రమాణ స్వీకారం సందర్భంగా గోరంట్లలో టీడీపీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. గ్రామీణ బ్యాంక్ వద్ద టీడీపీ నాయకుడు ఉమ్మర్ ఖాన్, అజంతా హోటల్ వద్ద నాగరాజు ఎల్ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేశారు. టీడీపీ జెండాలతో యువత నృత్యాలు చేశారు. పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చారు. టీడీపీ నాయకుడు నిమ్మల యువశేఖర్ తదితరులు కేక్ కట్‌చేశారు. బూదిలి గ్రామంలో టీడీపీ జెండాను ఆవిష్క రించి, కేక్ కట్ చేశారు.



చిలమత్తూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

చిలమత్తూరు: మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండు ఆవరణంలో భారీ ఎల్ఈడీ స్ర్కీన్ ఏర్పాటు చేశారు. జనసేన నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు.



పెనుకొండ : పట్టణంలో బుధవారం సాయంత్రం స్థానిక 4వ వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. అనంతరం 50 కిలోల కేక్‌ను కట్‌చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు.



ఇరిగేపల్లిలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

అగళి : మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ శ్రేణులు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి ఆనందోత్సవాల్లో మునిగితేలారు. కొంతమంది విజయవాడకే తరలి వెళ్లారు.

గుడిబండ: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లను పంచి పెట్టారు. ప్రతి గ్రామంలోనూ టీవీల్లో ప్రమాణస్వీకారాన్ని వీక్షించారు.

లేపాక్షి : మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ల సంబరాలు చేసుకున్నారు. లేపాక్షిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలువేసి నివాళ ల ర్పించారు. కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.





మణూరులో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

మడకశిర రూరల్: ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలో కూటమి నాయకులు, కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రతి గ్రామంలో కేక్‌ను కట్‌చేశారు. మణూరులో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. హరేసముద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆర్యవైశ్యులు చందకచర్లలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేయించారు.